సాక్షి తిరుపతి

గురువారం । 14 । సెప్టెంబర్ । 2023



బ్రహ్మోత్సవం.. సర్వం సిద్ధం

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమల సుందరంగా ముస్తాబైంది. విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. - 8లో



ఆకట్టుకున్న మాక్ జీ20 సదస్సు

శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాక్ జీ20 సదస్సు నిర్వహించారు. - 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	36	24
చిత్తూరు	35	25
తిరుమల	31	21
గూడూరు	38	28
నగరి	37	26

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 70,055 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 27,728 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ.5.32 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన వారికి 2 గంటల్లో దర్శనమవుతోంది.

సంప్రదాయబద్ధంగా వెంకటగిరి జాతర



మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్ : సంప్రదాయబద్ధంగా వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతరను వైభవంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్‌జేఆర్ భవనంలో జాతర నిర్వహణపై పలుశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి రాజాల సూచన మేరకు జాతర జరిపించనున్నట్లు వెల్లడించారు. జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ 4,5వ తేదీల్లో జాతర నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 1992లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వెంకటగిరి జాతరను దేవదాయశాఖకు అప్పగించారని గుర్తుచేశారు. సమావేశంలో ఆర్డీఓ కిరణ్‌కుమార్, డీఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్వీ మెడికల్ కాలేజీలో రీసెర్చ్ కన్సల్టెన్సీ



రీసెర్చ్ సెల్ ప్రారంభిస్తున్న చంద్రశేఖరన్, రవిప్రభు

తిరుపతి తుడా : తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు కన్సల్టెన్సీ సెల్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. బుధవారం కళాశాలలో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభుతో కలిసి రీసెర్చ్ కన్సల్టెన్సీ సెల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులకు ఈ సెల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వైద్య విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మాధవీలత, డాక్టర్ సునీత పాల్గొన్నారు.

విహంగం..విహారం!



విదేశీ విహంగాలు సీజన్‌కు ముందే వచ్చేశాయ్. నేలపట్టులో అతిథి పక్షులు సందడి చేస్తున్నాయ్. రక్షిత కేంద్రంలో కిలకిలరావాలు మార్మోగుతున్నాయ్. ముందుగా చేరుకున్న నత్తగుల్ల కొంగలు కనువిందు చేస్తున్నాయ్.. త్వరలోనేనే గూడ బాతులు.. తెల్లకంకణాయిలు.. తెడ్డుముక్కు కొంగలు.. ఫ్లెమింగోలు తరలిరానున్నాయ్.. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులు ఇబ్బంది పడకుండా పకడ్బందీగా వసతులు కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా చిన్నారులను ఆకట్టుకునేలా పార్కులను సన్నద్ధం చేస్తున్నారు.

- నేలపట్టులో నత్తగుల్ల కొంగలు
- సీజన్‌కు ముందే చేరుకున్న అతిథులు
- పక్షుల రక్షిత కేంద్రంలో ఏర్పాట్లు చేపట్టిన అధికారులు
- సందర్శకుల కోసం పక్కాగా వసతులు



కేంద్రంలో విడిది చేసిన నత్తగుల్ల కొంగలు



నేలపట్టు పక్షుల కేంద్రం ప్రధాన గేటు

నేలపట్టు పక్షుల కేంద్రం సమాచారం

- మొత్తం విస్తీర్ణం 458.92 హెక్టార్లు
- రిజర్వ్‌డ్ భూమి 288.14 హెక్టార్లు
- చెరువుల విస్తీర్ణం 82.56 హెక్టార్లు
- సీజన్‌లో విచ్చేసే పక్షులు సుమారు 16 రకాలు
- అన్ రిజర్వ్‌డ్ భూమి 88.22 హెక్టార్లు

దొరవారిసత్రం: ఆసియా ఖండంలో విదేశీ వలస విహంగాలకు అతి పెద్ద సంతానోత్పత్తి కేంద్రంగా భాసిల్లుతున్న నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం 1976లో ఏర్పాటైంది. ఏటా శీతాకాలంలో క్రమం తప్పకుండా నైజీరియా, బర్మా, ఆఫ్ఘనిస్తాన్, ఖజికిస్తాన్ తదితర దేశాల నుంచి గూడబాతులు, నత్తగుల్లకొంగలు, తెడ్డుముక్కుకొంగలు, స్వాతికొంగలు, నారాయణపక్షులు, బాతు జాతికి చెందిన పలు రకాల విహంగాలు ఆకాశ మార్గంలో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి ఇక్కడకు తరలివస్తుంటాయి. ఇక్కడి చెరువులోని కడప చెట్లపై సుమారు 7 నెలల పాటు విడిది చేసి వాటి సంతానాన్ని అభివృద్ధి చేసుకుని తిరిగి స్వస్థలాలకు వెళ్లిపోతుంటాయి. వీటిని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల నుంచి కూడా పెద్దసంఖ్యలో సందర్శకులు విచ్చేస్తుంటారు.

వలస పక్షుల సంతానోత్పత్తి ఇలా..

పక్షుల కేంద్రానికి వచ్చే వలస విహంగాల జీవన విధానం దాదాపు మనుషులను పోలి ఉంటుంది. విడివిడిగా ఇక్కడకు చేరుకున్న పక్షులు తొలుత ఆడ, మగ జాతులు ఒకదాన్ని ఒకటి అర్థ చేసుకుంటాయి. మగ పక్షికి ఆడ పక్షి గూడు కట్టుకునే పుల్లను అందించి స్నేహం కుదుర్చుకుంటాయి. అనంతరం చెరువులోని కడప చెట్లపై ఆడ,మగ పక్షులు గూళ్లు కట్టుకుని జత కడతాయి. ఆడ పక్షి గుడ్లు (2–3)పెట్టిన తర్వాత మగ పక్షి గుడ్ల రక్షణ బాధ్యత తీసుకుంటుంది. పిల్లలు పిగిలాక కూడా మగ పక్షి పిల్లలకు సంరక్షకుడిగా వ్యవహరిస్తుంది. పక్షులు 24 కిలోమీటర్ల దూరంలోని పులికాట్ సరస్సులో చేపలను వేటాడి పిల్లలకు ఆహారంగా అందిస్తాయి. ఈ సన్నివేశాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. పక్షి పిల్లలు పెద్దవయ్యాక చెరువులోనే పెద్ద పక్షులు ఈత నేర్పుతాయి. అవిఎగిరే స్థాయి వచ్చాక అన్నీ ఆయా దేశాలకు వెనుతిరిగి వెళ్లిపోతాయి.

సీజన్‌కు ముందే సందడి

నేలపట్టు పక్షుల కేంద్రంలో విహంగాల కిలకిలరావాలు సీజన్‌కు ముందే మొదలైంది. సాధారణంగా అక్టోబర్‌లో సీజన్ మొదలై ఏప్రిల్ వరకు కొనసాగుతుంది. అయితే ఎప్పటిలానే ఈ ఏడాది కూడా రెండు వందలకు పైగా నత్తగుల్ల కొంగలు ముందే చేరుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నేరేడు, మారేడు, అత్తిగుంట చెరువుల్లోకి నీరు చేరింది. ఆయా చెరువుల్లో పెరిగిన కడప చెట్లపై నత్తగుల్ల కొంగలు విడిది చేస్తున్నాయి. వీటితో పాటు పదుల సంఖ్యలో చుట్టపక్కల ప్రాంతాల్లోని పసువురుల కొంగలు, చిన్నస్వాతి కొంగలు, శబరి కొంగలు, నీటి కాకులు తదితరాలు దర్శనమిస్తున్నాయి. మరి కొన్ని విదేశీ విహంగాలు ఆకాశంలో చక్కర్లు కొడుతున్నాయి.

చకచకా ఏర్పాట్లు

పక్షుల రక్షిత కేంద్రంలో వన్యప్రాణి విభాగం, అటవీశాఖ అధికారులు సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేస్తున్నారు. విహంగాల రాక మొదలుకావడంతో పనులను వేగవంతం చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించి రూ.10లక్షలతో చెరువు కట్టపై వ్యూ పాయింట్ల వద్ద షెడ్లు, జింకల పార్కులో తాగునీటి గుంతలు, చెట్ల కింద పర్యాటకుల కోసం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. అలాగే నాలుగు ప్రాంతాల్లో రచ్చబండలు నిర్మించారు. ప్రస్తుతం పిల్లల పార్కులో పరికాలకు మరమ్మతులు చేయిస్తున్నారు. మరుగుదొడ్లలో విద్యుద్దీపాలు, పార్కింగ్ స్థలం అభివృద్ధి చేస్తున్నారు.



పార్కులో చుక్కల జింకలు



చెరువు కట్టపై వ్యూ పాయింట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్లు



పక్షుల కేంద్రంలోని పర్యావరణ కేంద్రం

పర్యాటకుల కోసం..



నేలపట్టు పక్షుల కేంద్రంలో పర్యాటకుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేశాం. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పార్కును సిద్ధం చేస్తున్నాం. సీజన్‌కు ముందే నత్తగుల్ల కొంగలు రావడంతో సందర్శకులు రాక ప్రారంభమైంది. అన్ని పక్షులు వస్తే అక్టోబర్ 1వ తేదీ నుంచి టికెట్ కౌంటర్ ప్రారంభిస్తాం. విదేశీ విహంగాలను వీక్షించి ప్రజలు ఆనందించేలా సర్వం సిద్ధం చేస్తున్నాం. – వి.భాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఫారెస్ట్ రేంజర్, నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం

రక్తసిక్తం..చంద్రబాబు జీవితం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం : చంద్రబాబు జీవితమంతా రక్తసిక్తమేనని టీటీడీ బోర్డు చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి పద్మావతిపురంలోని నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాలేజీ రోజుల నుంచే చంద్రబాబు అవినీతి, అక్రమాలు, హత్యా రాజకీయాలు చేయడం అలవాటని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో ఆయనకు మించిన వారు లేరని తెలిపారు. స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలతోనే సీఐడీ అరెస్ట్ చేసిందని, అయితే తమ నాయకుడు ఉత్తముడంటూ తెలుగు తమ్ముళ్లు గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కోటి తప్పులుకు పైగా చేసిన చంద్రబాబుకు జీవితకాలం జైలుశిక్ష విధించాలని సూచించారు. అవినీతికి పాల్పడినవారు జైల్లోనే ఉండాలే తప్ప ఇంట్లో కాదన్నారు. దేశం కోసం పోరాడిన మహానుభావులే జైలుకు వెళ్లినప్పుడు, అవినీతి అక్రమాలు చేసిన చంద్రబాబును కారాగారంలో పెట్టడంలో తప్పేముందని ప్రశ్నించారు. చంద్రబాబుపై అలిపిరిలో బాంబు దాడి జరిగితేనే ప్రజలు పట్టించుకోలేదని, ఇప్పుడు ఎవరు ఖాతరు చేస్తారని చెప్పారు. ఇన్నేళ్లకు చంద్రబాబు పాపం పండిందని రాష్ట్ర ప్రజలు సంతోషిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో జరిగిన మిగిలిన అవినీతి కేసుల విచారణ వేగవంతం చేయాలని కోరారు. ప్రజాధనం దోచుకుంటే ఎంతవారికైనా శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

తిరుప్పావై ప్రవచన కర్తలకు ఆహ్వానం

తిరుపతి కల్చరల్ : ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 17 నుంచి 2024 జనవరి 14వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు చెప్పేందుకు విద్వాంసులు తమ అంగీకారపత్రాలను సమర్పించాలని టీటీడీ బుధవారం కోరింది. ఇప్పటి వరకు ప్రవచనాలు చెప్పిన వారు ఈ ఏడాది కూడా అంగీకారం తెలపాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అర్హులైన వారు అక్టోబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలోపు ప్రత్యేకాధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టీటీడీ, తిరుపతి–517502 చిరునామాకు అంగీకార పత్రాలు పంపాలని వెల్లడించింది. నమూనా పత్రాన్ని www.tirumala.org వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు పేర్కొంది. వివరాలకు 9676120226, 8978734947 నంబర్లలో సంప్రదించాలని సూచించింది.

రేపటి నుంచి 'ఆరోగ్య సురక్ష'



కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జేసీ బాలాజీ తదితరులు

తిరుపతి అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష అమలుపై నిర్వహించిన వర్చువల్ సమావేశంలో తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో ఆరోగ్య సురక్షను ప్రభుత్వం రూపొందించిందన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు శిక్షణ, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో షెడ్యూల్ సిద్ధమైనట్లు వెల్లడించారు. శుక్రవారం నుంచి ఇంటింటికీ వలంటీర్లు, ప్రజాప్రతినిధులు వెళ్లనున్నట్లు వివరించారు. అనంతరం వైద్యసిబ్బంది వెళ్లి ప్రజలకు వారి ఇంటి వద్దనే ఏడు రకాల పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కింద వైద్యశిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష రిపోర్టుల ఆధారంగా డాక్టర్లు చికిత్సలందించనున్నట్లు వెల్లడించారు. అందరికీ ఆరోగ్య సురక్ష బ్రోచర్ అందించాలని స్పష్టం చేశారు. అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ డీకే బాలాజీ, డీఎంహెచ్‌ఓ శ్రీహరి, జిల్లా శిశు సంక్షేమ శాఖాధికారి జయలక్ష్మి, డీఈఓ శేఖర్, డీపీఎంఓ శ్రీనివాసులు, ఆరోగ్యశ్రీ కో–ఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా సచివాలయ అధికారి సుశీలాదేవి పాల్గొన్నారు.

మీ చిట్టి చేతులతోటే మట్టి గణపతి తయారు చేయండి ఇలా..

సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో

వినాయకుని పుట్టినరోజు ... గణేశ్ చవితి పండుగ వస్తోంది! ఈ రోజున పెద్దవాళ్లు, పెద్ద పెద్ద పందిళ్ల నిర్వాహకులూ పెద్ద పెద్ద విగ్రహాలు తయారు చేసి భారీ ఎత్తున పూజించడం మీకు తెలుసు కదా... అయితే ప్రకృతి ప్రేమికుడైన గణనాయకుడు ప్రకృతి సిద్ధమైన, సులువుగా తిరిగి ప్రకృతిలో కలిసిపోయేలా ఉండే మట్టిగణపతి విగ్రహాలను పూజించే వారికే బోలెడన్ని ఆశీస్సులు అందిస్తాడని మీకు తెలుసు కదా... మట్టి గణపతిని మీ చిట్టి చేతులతో స్వయంగా మీరే తయారు చేసి పూజలో ఉంచి, గణపతికి ఇష్టమైన పిండివంటలు ఆరగింపజేసి, మీ కోరికలన్నీ కోరండేం! సమయం ఆసన్నమైంది. 'అయ్యో! మాకు విగ్రహం తయారు చేయడం రాదే అనో, మా దగ్గర బంకమట్టి లేదు కదా... ఇప్పుడెలా' అనో దిగులు పడకండి. మట్టిగణపతి విగ్రహం తయారు చేసే విధానాన్ని మేమే మీకు నేర్పిస్తాం. ప్రతి సంవత్సరం లాగే ఇప్పుడు కూడా సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మట్టి గణపతి విగ్రహాల తయారీలో మీకు శిక్షణనిచ్చేందుకు ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తోంది.

ఈ నెల 16వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో 5 నుంచి 16 సంవత్సరాల లోపు గల బాలలందరూ పాల్గొనవచ్చును. దీనికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేదు. బంకమట్టిని నిర్వాహకులే ఉచితంగా సమకూర్చుతారు. అయితే మీరు చేయాల్సిందల్లా ఏమిటంటే... దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్‌చేసి మీ పేర్లను నమోదు చేసుకోవడమే! ఈ శిబిరంలో పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టిని గణనాయకుని ప్రతిమలుగా రూపొందించే విధానాన్ని నేర్పిస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం..? మీరు కూడా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మీరు తయారు చేసిన వినాయక ప్రతిమలను ఇంటికి తీసుకు వెళ్లి పూజించండి. శిక్షణకు వచ్చేవారు పాత వాటర్‌బాటిల్, పాతవస్త్రం వెంటతీసుకు రావడం మాత్రం మరచిపోవద్దేం!

అవిఘ్నమస్తు, అభీష్ట సిద్ధిరస్తు.

శిబిరం చిరునామా:

విశ్వం సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్
విశ్వం నగర్, జీవకోన, తిరుపతి
తేది : 16-09-2023 (శనివారం)
సమయం : ఉ. 9.30 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు.
రిజిస్ట్రేషన్లకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు : 96666 97219

కన్నీళ్లు తుడుస్తూ.. గోదాములు నిర్మిస్తూ!



చిల్లకూరు గ్రామంలో కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ గోదాము

ఆరుగాలం కష్టించి పండించిన పంటను కాపాడుకోలేక రైతులు అల్లాడిపోవాల్సిన పరిస్థితి ఎదురయ్యేది. ప్రకృతి వైపరీత్యాల నుంచి పంట దిగుబడిని కాపాడుకోలేక ఒకటి సగానికి తెగనమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొనేది. ఇలాంటి పరిస్థితులన్నింటికీ ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. రైతు కష్టాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే.. ప్రతి పది గ్రామాలకు ఒక మల్టీపర్పస్ గోదామని అందుబాటులోకి తీసుకొచ్చింది. రబీ నాటికి జిల్లాలో మొత్తం 145 గోదాములు తీసుకురావాలని లక్ష్యం నిర్దేశించింది.

- జిల్లాలో 145 గోదాముల నిర్మాణం
- మొత్తంగా 1.13 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసునే సౌలభ్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

తిరుపతి అర్బన్: రైతులు పండించే ఏ పంటలైనా నిల్వ చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్(బహుళప్రయోజనాలు) గోదాములు ఏర్పాటు చేస్తోంది. వీటిని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నేతృత్వంలో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఆ మేరకు జిల్లాకు 145 గోదాములు మంజూరు చేసింది. వాటిలో మూడు గోదాములు ఒక్కొక్కటి 1000 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకోవడానికి వీలుగా నిర్మిస్తోంది. మిగిలిన 142 గోదాముల్లో ఒక్కొక్కటి 500 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకోవచ్చు. మొత్తంగా 145 గోదాముల్లో 74 వేల మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకునే సౌకర్యం ఉంటుంది. ఈ క్రమంలో ఇప్పటికే మొదటి దశలో మంజూరైన 43 గోదాముల్లో 20 గోదాములు పూర్తయ్యాయి. మొత్తంగా అక్టోబర్ 31వ తేదీనాటికి మొదటి దశ గోదాములను రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. రెండో దశలో మంజూరైన 16 గోదాముల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మొత్తంగా వచ్చే రబీనాటికి జిల్లాలో 145 గోదాములు అందుబాటులోకి రానున్నాయి.



శ్రీకాళహస్తిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము

అందుబాటులో 34 మార్కెట్ కమిటీ గోదాములు

జిల్లాలో ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని 37 గోదాములు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 34,300 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకోవచ్చును. ప్రస్తుతం 27 గోదాముల్లో 25,600 మెట్రిక్ టన్నులు నిల్వ చేస్తున్నారు. మరో 10 గోదాములు ఖాళీగానే ఉన్నాయి. వాటిలో 8,700 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకోవడానికి వీలుంది. అద్దెకు ఇవ్వడంతో నెలకు రూ.2.15 కోట్ల మేర సమకూరుతోంది.

జిల్లా సమాచారం

- రబీ, రబీలో వరి దిగుబడి **84 వేల మెట్రిక్ టన్నులు**
- రెండు సీజన్‌ల్లో ఇతర పంటల దిగుబడి **16 వేల మెట్రిక్ టన్నులు**
- మొత్తంగా ఏడాదిలో **లక్ష మెట్రిక్ టన్నులు**
- మల్టీపర్పస్ గోదాముల్లో **74 వేల మెట్రిక్ టన్నులు నిల్వ**
- మార్కెట్ కమిటీ గోదాముల్లో **34.3 వేల మెట్రిక్ టన్నులు**
- ఏపీ సీడ్స్ గోదాముల్లో **5వేల మెట్రిక్ టన్నులు నిల్వ**
- **మొత్తంగా 1.13 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ**

రైతులకు వరం



మల్టీపర్పస్ గోదాములు రైతులకు ఓ వరమని చెప్పొచ్చు. 90 శాతం మంది రైతులు పంట నిల్వ చేసుకోవడానికి గోదాములు లేక తక్కువ ధరలకే విక్రయిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ పేరుతో గోదాములు ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగం. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. – శ్రీనివాసులు,రైతు, వాకాడు గ్రామం

రైతు సంక్షేమమే లక్ష్యం



రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ గోదాములను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇప్పటికే తొలిదశ గోదాములు అందుబాటులోకి వచ్చాయి. వచ్చే రబీ నాటికి అన్ని గోదాములు అందుబాటులో ఉంటాయి. – శ్రీనివాసులురెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లా అధికారి

మార్కెట్ కమిటీలో 37 గోదాములు



వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఉన్న 37 గోదాముల్లో 34,300 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకోవచ్చు. అయితే మల్టీపర్పస్ పేరుతో పది గ్రామాలకు ఒక చోట గోదాము ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రైతులు పండించిన పంటను స్టాక్ చేసుకోవచ్చు. – సురేంద్రబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా ఇన్‌చార్జి

క్లుప్తంగా

వాయిదా పడిన దేహదారుఢ్య పరీక్షలు నేటి నుంచి

కర్నూలు : రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్‌ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ రెండవ పటాలంలో ఆగస్టు 25వ తేదీ నుంచి దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. భారీ వర్షం కారణంగా సెప్టెంబర్ 4, 5వ తేదీ జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలను ఈనెల 21, 22వ తేదీకి వాయిదా వేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే నేటి (సెప్టెంబర్ 14) నుంచి ఈనెల 22వ తేదీ లోపు ఎప్పుడైనా కానీ ఆయా తేదీల్లో కేటాయించిన అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరుకావచ్చని కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్ కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

యువకుడికి కత్తిపోట్లు

గూడూరురూరల్ : పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై ఓ యువకుడు కత్తిపోట్లకు గురయ్యాడు. అపస్మారక స్థితిలో పడి ఉండడంతో రూరల్ పోలీసులు హైవే అంబులెన్స్‌లో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. రూరల్ సీఐ జి.దశరథరామారావు మాట్లాడుతూ చిల్లకూరు మండలం తిమ్మనగారిపాళానికి చెందిన అల్లం ప్రదీప్ కత్తిపోట్లకు గురైనట్లు వెల్లడించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవం..

సర్వం సిద్ధం







తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు టీటీడీ సర్వం సిద్ధం చేసింది. ఈనెల 18 నుంచి నుంచి అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. ఆలయ గోపురం.. తిరు వీధులను శోభాయమానంగా తీర్చిదిద్దింది. శ్రీవారి పుష్కరిణిని విద్యుద్దీపాలతో అలంకరించింది. భక్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించింది. – తిరుమల

18న శ్రీనివాససేతు ప్రారంభోత్సవం



అధికారులతో సమీక్షిస్తున్న స్మార్ట్ సిటీ ఎండీ హరిత

తిరుపతి తుడా : తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్‌ను ఈ నెల 18వ తేదీన అట్టహాసంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని స్మార్ట్ సిటీ ఎండీ హరిత ఆదేశించారు. బుధవారం ఈ మేరకు ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు.

హరిత మాట్లాడుతూ టీటీడీ, తిరుపతి స్మార్ట్ సిటీ సంయుక్త భాగస్వామ్యంతో రూ.650 కోట్లు వెచ్చించి ఫ్లైఓవర్ నిర్మించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా తిరుచానూరు మార్కెట్ వద్ద ప్రారంభోత్సవం చేయనున్నట్లు వివరించారుద్దా ప్రాంతంలో ప్రత్యేక గ్యాలరీలు సిద్ధం చేయాలని, అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. తాతయ్యగుంట గంగమ్మ దర్శనానికి ముఖ్యమంత్రి వస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్‌ఈ మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ శ్రీనివాసులు, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఏసీపీ బాలసుబ్రమణ్యం, రెవెన్యూ అధికారులు కేఎల్ వర్మ, సేతు మాధవ్, డీఈలు విజయ్ కుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్, నరేంద్ర, ఫైర్ అధికారులు శ్రీనివాసరావు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రారెడ్డి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయశాఖకు ప్రథమ స్థానం



ప్రసాద్‌రావు,డీఏఓ

తిరుపతి అర్బన్ : జిల్లా వ్యవసాయశాఖ రాష్ట్రంలోనే తొలి స్థానం దక్కించుకుంది. ఈ మేరకు బుధవారం అగ్రికల్చర్ కమిషనర్ హరికిరణ్ ప్రకటించారు. ఉత్తమ సేవలందించినందుకు ఈ ఏడాది మూడో పర్యాయం జిల్లాకు అవార్డు లభించింది. జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రసాద్‌రావు ఆగస్టుకు సంబంధించి అవార్డును అందుకోనున్నారు. ఆయన మాట్లాడుతూ సమష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు వెల్లడించారు.

21 నుంచి డిగ్రీ పరీక్షలు

తిరుపతి సిటీ : ఎస్వీ యూ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ ఐదు, ఆరవ సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలను ఈ నెల 21 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి దామ్లా నాయక్ బుధవారం తెలిపారు. అలాగే ఎస్వీయూ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలలకు సర్క్యులర్ పంపించామని వెల్లడించారు. మదనపల్లి బీటీ కళాశాల, చిత్తూరు పీవీకేఎన్ , తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అలాగే ఈ నెల 11వ తేదీన జరగవలసిన పీజీ నాలుగో సెమిస్టర్, ఎంఈడీ పరీక్షలను ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్నట్టు తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
ఖాళీ కొబ్బరి చిప్పల అమ్మకం కొరకు ఈ-వేలం ప్రకటన

Roc.No.C5/115/MTVAC/TML/2018 Dated: 12/09/2023

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదము సముదాయము నందు ప్రతి నిత్యము సుమారు 250 కిలోల వరకు ప్రోగు అవు ఖాళీ కొబ్బరి చిప్పలను తేది. 26.09.2023 నాడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కొనుగోలు పోర్టల్ వారి ద్వారా e-Platform నందు వేలం వేయుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి గలవారు కొనుగోలు పోర్టల్ వారు నిర్వహించు e-వేలం సంఖ్య 23193 నందు పాల్గొనవచ్చు.
మరిన్ని వివరములకు MTVAC కార్యాలయము, తిరుమల ఫోన్ నెంబర్: 0877-2263035 నందు కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

Roc No.PR4/13958/Adv.No.186/PRO/2023, Dt: 13.09.2023 కార్యనిర్వహణాధికారి



నూతన ఆవిష్కరణల స్క్రీనింగ్‌లో 48 ఎంపిక



ఆవిష్కరణల దరఖాస్తులను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

తిరుపతి సిటీ : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఇంక్యుబేటర్ కమిటీ మీటింగ్ బుధవారంతో ముగిసింది. ఇందులో ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు 150 నూతన ఆవిష్కరణల దరఖాస్తుల స్క్రీనింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ సి.రమణ మాట్లాడుతూ స్క్రీనింగ్ ప్రక్రియ ప్రిలిమినరీ సెలక్షన్‌లో సంకల్పం ప్రోగ్రామ్‌కు 30 మందిని, సంవృద్ధి ప్రోగ్రామ్‌కు 18 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి ఇన్నోవేషన్‌ను క్షుణంగా పరిశీలించి ఎంపిక పక్రియను పూర్తి చేశామన్నారు. ఎంపిక కాబడిన వారికి వ్యాపారంలో మెలుకువలు, స్టార్టప్ విధానం వంటి పలు అంశాలపై రెండు నెలల శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అనంతరం హైదరాబాద్‌లో జాతీయ స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అందులోనూ ఎంపికైన వారికి క్యాష్ గ్రాంట్ కింద సంకల్ప ప్రొగ్రామ్ ఇన్నోవేషన్స్‌కు రూ.5లక్షల చొప్పున,, సంవృద్ధి ప్రొగ్రామ్ ఇన్నోవేషన్స్‌కు రూ. 25లక్షల చొప్పున అందించనున్నట్లు వివరించారు. కమిటీ సభ్యులు డాక్టర్ పి బాల హస్సేన్‌రెడ్డి, డాక్టర్ విజయాభినందన, లక్ష్మీతులసి, సత్యగోపాల్, సునీల్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- ఆకట్టుకున్న జిల్లా స్థాయి యువజనోత్సవాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విజేతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మురళీకృష్ణ, మునిరత్నం



జానపద గానం చేస్తున్న కళాకారులు

తిరుపతి కల్చరల్ : వివేకానందుని జయంతిని పురస్కరించుకుని బుధవారం తిరుపతి ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగాయి. సెట్విన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పోటీలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా యువ కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.మునిరత్నం మాట్లాడుతూ యువజనోత్సవాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి అద్భుత కార్యక్రమానికి తమ కళాశాల వేదిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. సంగీతం, నృత్యం, జానపద కళల పరిరక్షణకు యువత నిరంతరం కృషి చేయాలని కోరారు. సెట్విన్ సీఈవో మురళీకృష్ణ మాట్లాడుతూ యువజనోత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి యువ కళాకారులు హాజరుకావడం సంతోషంగా ఉందాన్నారు. ఈ సందర్భంగా యువతకు 7 సాంస్కృతిక పోటీలు చేపట్టినట్లు తెలిపారు. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్వీ సంగీత కళాశాల ఉపాధ్యాయులు ఎం.సురేంద్ర, సి.హరనాథ్ పాల్గొన్నారు.

విజేతలు వీరే

జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలలో పలువురు కళాకారులు ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. జానపద బృంద నృత్య విభాగంలో సి.రమ్య బృందం, వి.శ్రీనిధి బృందం, జానపద సోలో నృత్యం విభాగంలో ఎం.సంధ్యారాణి, వి.శ్రీనిధి ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు.అలాగే జానపద బృంద సంగీత గానం విభాగంలో జేవీ సాయి వందన గ్రూప్, పూజితా గ్రూప్, అలాగే జానపద సంగీతం సోలో విభాగంలో ఎం.మనోజ్ కుమార్, ఎం.సుభాష్ విజేతలుగా నిలిచారు. వ్యాస రచన విభాగంలో పి.మోహిత, డి.వాసు, వాల్ పోస్టర్ పోస్టర్ మేకింగ్ విభాగంలో జి.దేవిప్రియ, ఎన్.తేజస్వి, ఫొటోగ్రఫీ విభాగంలో కె.మునిహేమంత్, ఎం.శ్రావణ్‌కుమార్ ప్రథమ, ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

ONE SITTING

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

■ ఇంటర్ MPC / BiPC / MEC / CEC APOSS (One Sitting) ద్వారా పాసయ్యే అవకాశం. ATN's Acadamy, S.D.Road, Tirupati, 8125432977, 9182769667.



■ తిరుపతి జిల్లా నాయుడుపేట పరిసర ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లు వెంచర్లు వేయుటకు అనువైన భూముల కొరకు సంప్ర ✆ 8074864669, 9110549394

PLOTS FOR SALE

■ మామిడి తోట ఫామ్ ల్యాండ్ ప్లాట్, శ్రీకాళహస్తి సమీపంలో కేవలం రూ.150/- చ.అడుగులు. హామీ ఇవ్వబడిన నెలవారీ రాబడితో రూ.10,000/- (3 సంవత్సరాలు). వివరాలకు సంప్రదించండి: 80192 77811.



బంగారం కొనబడును

■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5300. సంప్ర: 9700312403, 9398394289.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573833520, 9059633520.



■ క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీ నందు 28 మంది స్త్రీ/పు లకు ఉద్యోగాలు, జీ: 14,000+DA 6000+ఫ్రీ రూం, అ:7th to డిగ్రీ, పాస్/ఫెయిల్, సింధూ ప్రమోషన్స్,K.K.బీబిట్, 9908566508.

■ తిరుపతిలోని ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Salaries + Incentives కలవు. సంప్ర: 9000837907

■ తిరుపతిలో మెడికల్ షాపు నందు అనుభవం కల్గిన ఫార్మాసిస్టులు, క్యాషియర్ కావలెను. సంప్రదించండి సెల్: 90591 25981, 8328528372.

■ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ కాలేజ్, గురుకుల పాఠశాలల్లో Outsourcing పద్ధతిన పనిచేయుటకు ఫ్యాకల్టీ కావలెను, జీ: 20 వేలు. ✆ 8886688579.

■ మారుతీ కొరియర్ సర్వీస్ నందు Receptionist గా పనిచేయుటకు Male/ Female హిందీ మాట్లాడేవారు కావలెను. ✆ 9000088104, 9959112301.

■ తిరుపతి కొర్లగుంట DBR హాస్పిటల్ దగ్గర ఇంటిలో ఉండి పాపను చూసుకొనుటకు పనిమనిషి కావలెను. ✆ 9701181110

■ వర్క్‌ఫ్రమ్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12,000-35,000/- ఫ్రీ రూమ్ + భోజనం, Hyd. ఫోన్: 7893583999

■ రాధాకృష్ణ స్టీల్స్, తిరుపతిలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Tally తెలిసిన), సేల్స్ మేనేజర్స్(Qul: ఇంటర్ పాస్) కావలెను. ✆ 9848430736.

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ: 9640648899

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736926.

■ మదనపల్లిలో మా సమస్థ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8గంటల డ్యూటీ 9,000 జీతం+ESI,PF. Qly:10th pass or fail వివరాల కొరకు సంప్ర:72879 17477, 91829 64173

■ ప్రముఖ వ్యాపార సంస్థ గూడూరు నందు వర్క్ చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్ + అకామిడేషన్ కలదు. సెల్ : 85230 59639.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
9951602970

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనల చదివి, వాటిని విశ్వసించి పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్రహ్మోత్సవాలకు సమర్థవంతంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు

- మంగళం డిపోను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



సిబ్బందితో మాట్లాడుతున్న ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు

తిరుపతి అర్బన్: ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న తిరుమల బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులను సమర్థవంతంగా నడపాలని ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఆయన బుధవారం డీపీటీవో చెంగల్ రెడ్డితో కలిసి మంగళం డిపోను సందర్శించారు. డిపోలో మెయింటినెన్స్ బాగుందని కితాబిచ్చారు. బస్సుల రక్షణకు ఏర్పాటు చేసిన షెడ్డును పరిశీలించారు. బస్సుల మరమ్మతులకు సంబంధించి విడిభాగాలపై ఆరా తీశారు. బ్రహ్మోత్సవాలకు తిరుమలకు వెళ్లే బస్సులను పరిశుభ్రంగా ఉంచాలని, డిపో అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బస్టాండ్ ఏర్పాటు ప్రతిపాదనలో ఉందని చెప్పారు. మంగళం డిపో గతంలో జిల్లాలో అనేక సార్లు రాబడిలో ముందున్న విషయాన్ని గుర్తుచేశారు. ఓ వైపు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యలను కల్పిస్తూ, రాబడిని పెంచే దిశగా పనిచేయాలని సూచించారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

తిరుమల బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఉద్యోగ సంఘం నేతలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గరుడోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు వెళతారని, అత్యధికంగా బస్సులను ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఈ నరసింహులు, సీటీఎం భాస్కర్ రెడ్డి , మంగళం డిపో మేనేజర్ భాస్కర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ నిర్మల, డిపో అసిస్టెంట్ ఇంజినీర్ కళావతి, వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిపో కార్యదర్శి ప్రకాష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ జీ20 సదస్సు



వివిధ దేశాల ప్రతినిధుల వేషధారణలో విద్యార్థులు

శ్రీకాళహస్తి: మండలంలోని ఊరందూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాక్ జీ20 సదస్సు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులు, ఆహ్వానితులుగా విద్యార్థులు వేషధారణ ధరించి కనువిందు చేశారు. ఆయా దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రదర్శించారు. ఎంఈఓ బాలయ్య, ప్రధానోపాధ్యాయని రాజకుమారి, ఉపాధ్యాయులు సురేష్, రమేష్, శాంతి, మురళి, రజియా, శ్రీనివాసులు, వరలక్ష్మి, మల్లికార్జున, రమేష్‌రెడ్డి, బిందు, సుమతి, అనూష పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలురు) : కోట : తిరుపతి జిల్లా

ఆర్.సి.నెం.01-బి/టెండర్లు/2023-24 తేది: 14.09.2023

టెండరు ప్రకటన

తిరుపతి జిల్లాలో నడపబడుచున్న 7 మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయములు అనగా కోట స్కూల్ & జూనియర్ కళాశాల (బాలురు), తొరవారిసత్రం స్కూల్ & జూనియర్ కళాశాల (బాలురు), గూడూరు (విద్యానగర్) స్కూల్ (బాలికలు), ఉదయమానిక్యం (చంద్రగిరి) స్కూల్ (బాలికలు), సత్యవేడు స్కూల్ (బాలురు), ఐతేపల్లి (తాటితోపు) స్కూల్ (బాలురు), వెంకటగిరి స్కూల్ (బాలురు) లకు 2023-24 విద్యా సంవత్సరమునకు గాను కావలసిన **1) కూరగాయలు, 2) అరటిపండ్లు, 3) కోడిగుడ్లు, 4) చికెన్, 5) స్టేషనరీ, 6)** పాలు సరఫరా చేయుటకు అమ్మకపు లైసెన్సు కలిగివున్న వారి నుండి ప్రతి విద్యాలయానికి విడివిడిగా సీల్డ్ టెండరు కోరబడుచున్నవి.

ఆసక్తి గల వారు పై వస్తువులపై టెండరు షెడ్యూలును పొందుటకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ పేరున స్టేట్‌బ్యాంక్ నందు, మరియు **స్టేషనరీ షెడ్యూలు మాత్రమే " ప్రిన్సిపాల్ ఎం.జె.పి.ఎ.పి.బి.సి.డబ్ల్యు గురుకుల విద్యాలయాల (బాలురు), కోట** పేరుతో భారతీయ స్టేట్‌బ్యాంక్, విద్యానగర్ నందు మాత్రమే చెల్లుబాటు అగునట్లు షెడ్యూలు ధరను డి.డి. రూపేణ మాత్రమే చెల్లించి టెండర్ ఫారంలను **16.09.2023 నుండి 24.09.2023 తేది సాయంత్రం 04.00 గంటల** లోపు పొందగలరు. టెండరు ఫారం ఖరీదు స్టేషనరీకు రూ.1000/- ఇతర టెండర్ ఫారం ఖరీదు రూ.500/-, నగదు రూపేణ టెండరు షెడ్యూలు ఇవ్వబడదు. పోస్ట్ ద్వారా టెండరు షెడ్యూలు పంపబడవు.

పూర్తి చేసిన టెండర్లను **24.09.2023 తేది సాయంత్రం 4.00 గంటల లోపు** వేయదలచుకున్న పాఠశాల యందు గల టెండరు బాక్సు నందు వేయవలెను మరియు స్టేషనరీ టెండర్ మాత్రమే కన్వీనర్ కోట పాఠశాల మరియు కళాశాల నందు గల టెండరు బాక్సు నందు వేయవలెను. అట్లు పూర్తి చేసిన **సీల్డ్ టెండర్లు 25.09.2023 తేదిన ఉదయం 11.00 గంటలకు** శ్రీయుత సంయుక్త కలెక్టర్, తిరుపతి జిల్లా వారి కార్యాలయం నందు తెరవబడును. నియమ నిబంధనలు అతిక్రమించిన టెండర్లు అంగీకరించబడవు. టెండర్ల ఇతర వివరాలకు సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించవలెను. టెండరు షెడ్యూలుతో పాటు పైన తెలిపిన విధముగా ఇ.యం.డి రుసుము సంబంధిత విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పేరున వారి వారి ప్రదేశాలలో చెల్లుబాటు అగునట్లు డి.డి.తో జత చేయవలెను.

నిబంధనలు : **శ్రీయుత కార్యదర్శి ఎం.జె.పి.ఎ.పి.డబ్ల్యు.ఆర్.ఇ.ఐ. సొసైటీ,** విజయవాడ వారిచే జారీ చేయబడిన నియమ నిబంధనల ప్రకారము చేయబడును. ప్రతి ఐటమునకు శాంపిల్స్‌ను సమర్పించవలెను. అట్టి శాంపిల్స్ టెండరు తెరవబడు సమయమున చూపవలెను. టెండరుదారులు టెండరు తెరవబడు సమయమున తప్పక హాజరు కావలెను. అట్లు కానిచో సదరు టెండరు రద్దు చేయబడును మరియు చెల్లించిన ఇ.యం.డి ను ప్రభుత్వ ఖాతాకు జమ చేయబడునని, తిరిగి చెల్లించబడదని తెలియజేయడమైనది. టెండరుదారుడు " పాన్‌కార్డు నెంబర్ " జిరాక్స్ కాపీని జత చేయవలెను. ఆమోదము పొందిన టెండరుదారుని బిల్లులో ప్రభుత్వ నిబంధనలను ఎవరైనా అతిక్రమించినా పాలనాపరమైన లేదా ఇతరత్రా ఇబ్బందులు కలిగించినా, ఎటువంటి నోటీసు లేకుండా, టెండరు రద్దు చేయుటకు సంయుక్త కలెక్టర్ / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, తిరుపతి జిల్లా వారికి పూర్తి అధికారం కలదు.

DPC చైర్మన్ & జాయింట్ కలెక్టర్, తిరుపతి జిల్లా వారి ఆమోదంతో
ఐట్లు : శ్రీ కె.నారాయణరావు, కన్వీనర్ & ప్రిన్సిపాల్,
ఎం.జె.పి.ఎ.పి.బి.సి.డబ్ల్యు గురుకుల విద్యాలయాల (బాలురు)
కోట (మం), తిరుపతి జిల్లా

వస్త్ర దుకాణానికి నిప్పు

తిరుపతి క్రైం : పాత గొడవలతో ఓ వ్యక్తి వస్త్ర దుకాణానికి నిప్పంటించిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఈస్ట్ పోలీసులు తెలిపిన కథనం మేరకు.. గోవిందరాజస్వామి గుడి పక్కన మాడ వీధిలో భార్గవ అనే వ్యక్తి దుస్తుల షాపు నిర్వహిస్తున్నాడు. అతనికి రోహిత్ అనే వ్యక్తితో గతంలో గొడవైంది. ఇది మనసులో పెట్టుకున్న రోహిత్ పెట్రోల్ తీసుకువచ్చిన షాపుపై పోసి నిప్పంటించాడు. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.20 లక్షల విలువ చేసే దుస్తులు దగ్ధమైనట్లు బాధితుడు వెల్లడించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవాలు..దూడలకు టీకాలు



దూడకు బ్రూసెల్లా టీకా వేస్తున్న వైద్యులు

తిరుపతి అర్బన్ : జిల్లావ్యాప్తంగా గొర్రెలకు టీకాలు వేస్తున్నట్లు పశువైద్య విభాగం అధికారి రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10.5లక్షలు గొర్రెలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 7లక్షల గొర్రెలకు టీకాలు వేశామని వెల్లడించారు. ఈ నెల 30వ తేదీ నాటికి 100శాతం టీకాలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. వర్షకాలంలో జీవాలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు వివరించారు. అలాగే పెయ్య దూడలకు బ్రూసెల్లా టీకాలను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 18వేల పెయ్యదూడలను గుర్తించి టీకాలు వేస్తున్నట్లు వెల్లడించారు.

రిమాండ్ ఖైదీలకు వైద్య పరీక్షలు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి క్రైం : తిరుపతి స్పెషల్ సబ్‌జైలులో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 171 మంది రిమాండ్ ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ క్యాంపును ప్రారంభించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగి, విడుదలైన తర్వాత సమాజానికి ఉపయోగపడేలా జీవనం సాగించాలని సూచించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ గురుశేఖర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ శ్రీహరి, టీబీ నివారణ అధికారి అరుణ సులోచనాదేవి, డీఐఓ శాంతకుమారి, డీపీఎంఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.